# వక్స్ ప్రొటెక్షన్ బిల్ 2025 ను వెంటనే వెనక్కి తీసుకోవాలి






మేట్ పల్లి ఏప్రిల్ 18 (వుదయం విలేఖరి) కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన వక్స్ ప్రొటెక్షన్ బిల్లు 2025 పై మెట్పల్లి పట్టణానికి చెందిన ముస్లింలమైన మేము తీవ్రంగా ఖండిస్తున్నామని అభ్యంతరం వ్యక్తం చేస్తున్నామని కోరుతూ పాదయాత్ర నిర్వహించి ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించారు ఈ బిల్లులోని అంశాలు ముస్లిం సమాజ హితానికి విరుద్ధంగా ఉండడమే కాకుండా దేశంలో నీ ముస్లింలు ఆస్తులుగా దేవుని పేరు మీద ఇచ్చిన వక్స్ ఆస్తుల పరిరక్షణ హక్కులను కుదిరించేందుకు గల నిబంధనలు ఉన్నాయని భావిస్తున్నాం ముస్లిం సమాజ పక్షం నుంచి ఎలాంటి సూచనలు లేకుండా ఏకపక్షంగా తీసుకున్న ఈ నిర్ణయాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం ఇట్టి విషయం మమ్మల్ని తీవ్రంగా కలిసి వేసింది అన్నారు ముఖ్యంగా వక్స్ బోర్డు పరిరక్షణ కమిటీలలో ముస్లిం చేతరులను చేర్చడం వంటి ప్రతిపాదనను మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం ఇది ముస్లిం సమాజ భావోద్వేగాలను తీవ్రంగా వ్యతిరేకంగా ఉండడమే కాక వక్స్ ఆస్తుల స్వతంత్రతను భంగపరిచే చర్యగా భావిస్తున్నాం అందువల్ల మా విన్నపాన్ని పరిగణించి కేంద్ర ప్రభుత్వానికి మీ అభిప్రాయాలు చేరవేసి వక్స్ ప్రొటెక్షన్ బిల్ 2025ను వెంటనే వెనక్కి తీసుకునేలా మా విన్నపాన్ని ప్రాధాన్యతతో పరిగణించాలని కోరుతున్నామన్నారు

ఈ కార్యక్రమంలో పలువురు ముస్లిం మైనారిటీ సోదరులు తదితరులు పాల్గొన్నారు

# జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పై పాదయాత్ర...



కోరుట్ల ఏప్రిల్ 18 (వుదయం ప్రతినిధి) ఏఐసీసీ పిసిసి పిలుపు మేరకు జై బాపు జై భీమ్.జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా పాదయాత్ర నిర్వహించారు ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ ఆది శ్రీనివాస్ నిర్ణయం మేరకు కథలాపూర్ మండలం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో కలిగోట గ్రామంలో రాజ్యాంగ పరిరక్షణలో భాగంగా గ్రామంలోని వీధులలో పాదయాత్ర చేస్తూ రాజ్యాంగం యొక్క విలువల్ని అలాగే రాజ్యాంగం మనకు కల్పించినటువంటి హక్కుల్ని తెలుపుతూ ప్రజలకు రాజ్యాంగం పై అవగాహన కల్పిస్తూ పాదయాత్ర నిర్వహించడం జరిగింది ఇట్టి జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితి నాగరాజు మార్కెట్ కమిటీ చైర్మన్ పుంద్ర నారాయణరెడ్డి రాష్ట్ర ఫిషర్మెన్ చైర్మన్ కల్లెడ గంగాధర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పులి శిరిష హరిప్రసాద్ జిల్లా కార్యదర్శి గోపీడి ధనుంజ్ రెడ్డి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అంబటి రాధాకృష్ణ గ్రామ శాఖ అధ్యక్షులు రాజేశ్ నాయక్ మాజీ ఉప సర్పంచ్ రాజేశం ముద్దరకొల అనిల్ జవ్వాజి రవి వర్దినేని లింగరావు కలికోట శతిష్ ఎండి మొయినోద్దీన్ విద్యాసాగర్ కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా శాంతియతంగా నిరసన..



కోరుట్ల ఏప్రిల్ 18 (వుదయం ప్రతినిధి) కోరుట్ల లో వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లింలు శుక్రవారం జుమా ప్రత్యేక నమాజు ఆనంతరం నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వక్ఫ్ అమెండ్మెంట్ బిల్లు పేరుతో కేంద్ర ప్రభుత్వం కక్ష పూరితంగా వ్యవహరిస్తుందని ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ బోర్డ్ పిలుపు మేరకు శుక్రవారం అన్ని ప్రార్థన మందిరల వద్ద నల్ల రిబ్బన్లు ధరించి కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా శాంతియతంగా నిరసన తెలిపారు కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్లులు ఉపసంహరించకోవాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా మైనారిటీ నాయకులు మత పెద్దలు మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం మతాల మధ్య చిచ్చు పెడుతుందని విమర్శించారు రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తూట్లు పొడుస్తూ వక్ఫ్ సవరణ బిల్లును ఆమోదం తెలుపడం దుర్మార్గమని విమర్శించారు వక్ఫ్ కు ఇచ్చిన భూములు మసీదులకు దర్గాలకు అఘర్ ఖానాలకూ స్మశానాల నిర్మాణ కోసం మతపరమైన ధర్మిక కార్యక్రమాల కోసం తమ పూర్వికులు భూములను దానం చేశారన్నారు తమ పూర్వికులు దానం చేసిన భూములపై ఎవరికి హక్కు ఉండదని అది దేవుని పేరుతో ఉన్న ఆస్తి ఆన్నారు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వక్ఫ్ సవరణ నల్ల చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు ఈకార్యక్రమంలో మైనార్టీ నాయకులు వివిధ మసీదుల కమిటీ సభ్యులు మౌలానాలు మౌజన్లు ఇమామ్లు మత గురువులు మత పెద్దలు ముస్లిం యువత తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో పల్లె నిద్ర...





కోరుట్ల ఏప్రిల్ 18 (వుదయం ప్రతినిధి) తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ పిలుపు మేరకు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వడి కృష్ణారావు ల ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ ఆధ్వర్యంలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు కోరుట్ల మండలంలోని సంగెం గ్రామంలో జిల్లా సేవాదళ్ అధ్యక్షులు నాయిని సురేష్ గౌడ్ రాష్ట్ర కోశాధికారి శ్రీగద్దె నరహరి ఆధ్వర్యంలో గురువారం దళితవాడలో భోజనం చేసిన అనంతరం గ్రామంలో పల్లెనిద్ర చేశారు ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులు నాయిని సురేష్ తో పాటు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం కోరుట్ల మాజీ జెడ్పిటిసి సభ్యులు తోట గంగాధర్ బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ జాతీయ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ పటేల్ సంగెం గ్రామ శాఖ అధ్యక్షులు పరిష తుకారం గ్రామ శాఖ సేవాదళ్ అధ్యక్షులు అఖిల్ సీనియర్ నాయకులు పోతుగంటి శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజల భద్రత శాంతి భద్రతల పరిరక్షణ...

**జగిత్యాల పట్టణంలో అర్ధరాత్రి పోలీసుల ప్రత్యేక తనిఖీలు...**



జగిత్యాల ఏప్రిల్ 18 (వుదయం ప్రతినిధి) శాంతి భద్రతల పరిరక్షణ ప్రజల భద్రతకు ప్రధాన ప్రాధాన్యత ఇస్తూ జిల్లా సుపరెండేంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జగిత్యాల పట్టణంలో అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకూ ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు రాత్రి సమయంలో నిఘా మరింత పటిష్టం చేస్తూ సమయానుకూల చర్యలు తీసుకోవడం ద్వారా చాలా వరకు నేరాలను నియంత్రించవచ్చునని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఆలోచన మేరకు జగిత్యాల పట్టణంలోని ప్రదాన కూడలు బస్ స్టాండ్ చౌరస్తాల్లో రహదారి పాయింట్లలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా నిషేధిత మత్తుపదార్థాలు ఇతర చట్టవిరుద్ధ వస్తువులను గుర్తించేందుకు శిక్షణ పొందిన నార్కోటిక్ డాగ్ స్క్వాడ్లతో బాంబ్ స్క్వాడ్ సిబ్బందితో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు ఈ తనిఖీల ముఖ్య ఉద్దేశం నేరాలు నివారించడం నిషేధిత మత్తు పదార్థాల వినియోగం అక్రమ రవాణా నిరోధించడం చట్టవిరుద్ధ చర్యలపై పటిష్ట నిఘా పెట్టడం అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచి వారి వివరాలను అడగడం జరిగింది అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 100 కి సమాచారం అందించాలని సూచించారు సమాజంలో శాంతిభద్రతలను పరిరక్షించేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని అదికారులు కోరారు

# డయాలసిస్ చేస్తుండగా వ్యక్తి మృతి

ముథోల్, ఏప్రిల్17(వుదయం ప్రతినిధి): మల్లాపూర్ మండలం కుస్తాపూర్ గ్రామానికి చెందిన నీరటి ముత్తయ్య(60) డయాలసిస్ సర్జరీ చేపించుకునేందుకు ప్రభుత్వ ఆసుపత్రిలో జాయిన్ అయ్యారు. వైద్యులు డయాలసిస్ చేస్తుండగా ముత్తయ్య మృతి చెందడంతో కుటుంబ సభ్యులు ఆందోళ చేయగా ఎస్సై శ్రీకాంత్ ఘటన స్థలానికి చేరుకొని బాధితులను సముదాయించారు. పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామన్నారు.

# కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన కూన గోవర్ధన్



మేట్ పల్లి ఏప్రిల్ 18 (వుదయం విలేఖరి) ఇబ్రహీంపట్నం మండలం తిమ్మాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ సల్ల సునీల్ కుమార్తె ఎంగేజ్మెంట్ వేడుకల్లో పాల్గొని కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ తో పాటు ఇబ్రహీంపట్నం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నల్లూరి సాగర్ మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి అంద మారుతి మాజీ ఎంపిటిసి రాములు కన్నడ గంగాధర్ పరుశురాం కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పై పాదయాత్ర...

**ప్రజాస్వామ్య పరిరక్షణ కాంగ్రెస్ తోనే సాధ్యం...**
**కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకెళ్లాలి...**
**పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్**



కోరుట్ల ఏప్రిల్ 18 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ 7,8,9,వ వార్డులలో ఆయా వార్డు ఇన్చార్జ్ ల ఆధ్వర్యంలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పాదయాత్ర కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ల ఆదేశాల మేరకు నిర్వహించారు ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ విచ్చేశారు ఈసందర్భంగా విచ్చేసిన నాయకులు కార్యకర్తలతో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం పై భారతీయులమైన మేము మా రాజ్యాంగాన్ని అత్యంత పవిత్రమైనదిగా ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగంగా భావిస్తామని మాకు సర్వభౌమత్వ సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగా నిర్మించుకోవడానికి సాంఘిక ఆర్థిక రాజకీయ న్యాయాన్ని ఆలోచన భావ ప్రకటనను అంతస్థుల్లోనూ అవకాశాల్లోనూ సమానత్వాన్ని కల్పించడానికి కుల మత ప్రాంత వర్ణ లింగ ధనిక పేద లాంటి ఏ రకమైన భేదాలు లేకుండా అందరికీ సమాన హక్కులు బాధ్యతలు రాజ్యాంగం కల్పించిందని ఇటీవల పరిమాణాలు రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ సమాజంలో అశాంతిని నెలకొల్పుతున్నాయి విభేదాలు సృష్టిస్తూ రాజకీయ మనుగడ కోసం విద్వేషాలు రెచ్చగొడుతున్నాయి ఇలాంటి తరుణంలో శాంతి అహింసను మూల సూత్రాలుగా మనకు బోధించే మహాత్ముడి స్ఫూర్తిగా మనుషులంతా ఒక్కటే అంటూ రాజ్యాంగంలో అందరికీ సమాన హక్కులు కల్పించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తూ మన గొప్ప రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి చిత్తశుద్ధితో అంకితభావంతో అహర్నిశలు కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేయించారు అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు రాజ్యాంగ పరిరక్షణ కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలిపారు రాజ్యాంగాన్ని రచించింది కాంగ్రెస్ పార్టీ అని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని రాజ్యాంగాన్ని పరిరక్షించేది కూడా కాంగ్రెస్ పార్టీ అని అన్నారు అలాంటి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన వార్డు వార్డులలో ఇంటింటికి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించాలని స్థానిక సంస్థల్లోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని కాబట్టి ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రతి వార్డులో ర్యాలీ నిర్వహించాలని తెలిపారు ఈకార్యక్రమంలో వార్డ్ ఇంచార్జిలు ముత్యాల గంగాధర్ అయిండ్ల గణేష్ ఎడ్ల రమేష్ ఈరబత్తిని దశరథం అన్నం అనిల్ ఎంబేరి నాగభూషణం ఆడెపు మధు పుప్పాల ప్రభాకర్ జిందం లక్ష్మీనారాయణ బూరుగు రామస్వామి గౌడ్ ఎలిశెట్టి భూంరెడ్డి రాజోజి భూమయ్య మ్యకల నర్సయ్య సోగ్రాభి నాజుమోద్దీన్ ఎంబేరి సత్యనారాయణ చిటిమెల్లి రంజిత్ గుప్తా శ్రీరాముల అమర్ ఏఆర్ అక్బర్ చిట్యాల లక్ష్మీనారాయణ ఎతిరాజం నర్సయ్య కట్కమ్ దివాకర్ వాసం అజయ్ యాటం అరుణ్ చిలువేరి విజయ్ తెడ్డు విజయ్ తునికి సాయి రాచకొండ నవీన్ గోపి జీకురి కిషోర్ కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు వార్డులలో మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బార్ అసోసియేషన్ మహిళా ప్రతినిధి ని సన్మానించిన ప్రసన్న హరికృష్ణ



మేట్ పల్లి ఏప్రిల్ 18 (వుదయం విలేఖరి) ఇటీవల మెట్పల్లి కోర్టు బార్ అసోసియేషన్ మహిళా ప్రతినిధిగా ఎన్నికైన ఆకుల మానసను శుక్రవారం శాలువాతో సత్కరించిన ప్రసన్న హరికృష్ణ ఈ కార్యక్రమంలో ఐక్యుమెంట్స్ యాసిన్ లింగంపల్లి సంజీవ్ ఆకుల ప్రవీణ్ కుశల్ గంగాధర్ ప్రవీణ్ రాజు గాదే నర్సింగరావు చౌడల కమలాకర్ తదితరులు పాల్గొన్నారు

# పేకాట స్థావరంపై సిసిఎస్ పోలీసుల దాడి...

**పోలీసుల అదుపులో 5 గురు 21 వేల 120/- రూపాయలు స్వాదీనం...**



మేట్ పల్లి ఏప్రిల్ 18 (వుదయం విలేఖరి) ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని బండలింగాపూర్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో సిసిఎస్ పోలీసు లు దాడి చేశారు పేకాట ఆడుతున్న 5 గురుని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 21 వేల 120 /రూపాయల నగదు 5 మొబైల్ ఫోన్స్ ను సీజ్ చేసినట్లు తెలిపారు పేకాట ఆడుతూ పట్టుబడ్డ వారిని ఇబ్రహీంపట్నం పోలీసులకు అప్పగించగా కేసు నమోదు చేయడం జరిగింది జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ఆదేశాలతో అక్రమ అసాంఘిక కార్యక్రమాలపై నిఘా పటిష్టం చేసి పక్క సమాచారంతో దాడులు నిర్వహిస్తున్నట్లు సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు ఈకార్యక్రమంలో కానిస్టేబుల్స్ వినోద్ రమేష్ ఆఫ్రోజ్ కమలాకర్ పాల్గొన్నారు

# నిజామాబాద్ పార్లమెంటు రివ్యూ మీటింగ్...



కోరుట్ల ఏప్రిల్ 18 (వుదయం ప్రతినిధి) హైదరాబాద్ గాంధీ భవన్ లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్న అధ్యక్షతన శుక్రవారం జరిగిన సికింద్రాబాద్ నిజామాబాద్ పార్లమెంట్ ల రివ్యూ మీటింగ్ లో పాల్గొన్న కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు తో పాటు ఆయా నియోజకవర్గాల ఇన్చార్జీలు పాల్గొన్నారు

# అద్దంకి వ్యాఖ్యలు అహంకారపూరితం...!

**కాంగ్రెస్ కాదు స్కాంగ్రెస్ పార్టీ...**
**బిజెపి నాయకులు మర్రిపెల్లి సత్యమ్ రాగిల్ల సత్యనారాయణ**




జగిత్యాల ఏప్రిల్ 18 (వుదయం ప్రతినిధి) మోడీ అమిత్ షా లు కేడీలు దొంగలు దరిద్రులు అంటూ మోడీని తొక్కి తన్ని జైలులో పెడతాము అంటూ ఒక ప్రధాని పదవిలో ఉన్న మోడీని ఏకవచనంతో సంభోదించడం రాజ్యాంగ బద్ధమైన ఎమ్మెల్సీ పదవిలో ఉన్న అద్దంకి దయాకర్ అహంకారానికి నిదర్శనం అని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ ప్రధాన కార్యదర్శి రాగిల్ల సత్యనారాయణ విమర్శించారు శుక్రవారం ప్రధాని మోడీ అమిత్ షా లపై ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ చేసిన వ్యాఖ్యలపై సత్యం సత్యనారాయణ స్పందించారు బ్రిటిషోళ్ళకే భయపడలేదని బీజేపీకి భయపడం అన్న దయాకర్ వ్యాఖ్యలు హాస్యాస్పదం అని అన్నారు బ్రిటిషోళ్లు నాటిన విత్తనమే కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ మొట్ట మొదటి అధ్యక్షులు ఏఓ హ్యూమ్ ఒక బ్రిటిష్ అధికారి అన్న విషయం దయాకర్ కు తెలియక పోవడం ఆయన అవివేకానికి నిదర్శనం అన్నారు గుజరాత్ లో జరిగిన ఏఐసీసీ సమావేశాల్లో బీజేపీని ఓడిస్తాం అనగానే సోనియా రాహుల్ పై ఈడీ దాడులు చేస్తోందని కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని అన్నారు గతంలో సుబ్రహ్మణ్య స్వామి నేషనల్ హెరాల్డ్ మీద మని ల్యాండరింగ్ కేసు వేశారని అప్పటి నుండి దానిమీద ఈడీ విచారణ జరుపుతోందని విచారణలో భాగంగా సోనియా రాహుల్ ల ప్రమేయం ఉన్నట్టు ఈడీ గుర్తించడం తోనే సోనియా రాహుల్ ల మీద ఛార్జ్ షీట్ ఫైల్ చేసిందన్నారు ఈడీ అనేది రాజ్యాంగ బద్ధమైన ఒక సంస్థ అని అలాంటప్పుడు మోడీకి అమిత్ షాకి ఏమి సంభందం అని ప్రశ్నించారు ఈడీ అనేది బిజెపి అధికారంలో వచ్చాకనే రాలేదని రాజ్యాంగం అంబేద్కర్ గురించి పదే పదే మాట్లాడే కాంగ్రెస్ పార్టీ ఈడీని అవమానిస్తే రాజ్యాంగాన్ని అంబెద్కర్ ని అవమానించినట్లేనని కాంగ్రెస్ నాయకులు గుర్తుంచుకోవాలన్నారు ఒకవేళ ఈకేసులో సోనియా రాహుల్ ల తప్పు లేకుంటే కోర్టులో తమ నిజాయితీని నిరూపించుకోవాలని ఈడీ ఆఫీస్ ల ముందు నిరసనలు తెలపడం కాంగ్రెస్ పార్టీ దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు దేశమంతా కులగణన చేపట్టాలని పార్లమెంట్ లో రాహుల్ డిమాండ్ చేయడం వల్లనే బిజెపి కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపిస్తున్న కాంగ్రెస్ నాయకులు అసలు సోనియా రాహుల్ ఏ కులానికి చెందినవారో గాంధీ కుటుంబానికి సోనియా కుటుంబానికి ఉన్న సంబంధం ఏమిటో చెప్పాలని ప్రశ్నించారు చెట్టుపేరు చెప్పుకొని కాయలు అమ్ముకున్నట్లు గాంధీ పేరు తగిలించుకొని నకిలీ గాంధీలు తయారు అయ్యారని వారిని దేశప్రజలు ఏమాత్రం విశ్వసించడం లేదని అందుకే వరుసగా జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బొందపెడుతున్నారని దీన్ని కాంగ్రెస్ నాయకులు జీర్ణచుకోలేక చౌకబారు విమర్శలు చేస్తున్నారన్నారు కాంగ్రెస్ పార్టీ దేశాన్ని ఎక్కువ కాలం పాలించి స్కాంగ్రెస్ పార్టీగా మారిందని ఎద్దేవా చేశారు ఈసమావేశంలో బిజెపి జిల్లా కోశాధికారి సుంకేటి దశరథ రెడ్డి పట్టణ ఉపాధ్యక్షులు బైరి రాజేందర్ రాగిల్ల నారాయణ తోపాటు పలువురు పాల్గొన్నారు

# 2028 లో అధికారం బిసిలదే

- రాజ్యాధికారం కోసం బహుజనులందరం ఏకమవ్వాలి
- బీసీలు అంటే బలహీనులు కాదు బలవంతులు
- నాగర్ కర్నూల్ బిసి చైతన్య సభలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న
- బీసీ డిక్లరేషన్ విడుదల చేసిన బీసీ సంఘాల నాయకులు



నాగర్ కర్నూల్ ఏప్రిల్ 18(వుదయం ప్రతినిధి) 2028 లో తెలంగాణలో అధికారం చేపట్టబోయేది బిసిలేనని, అగ్రకులాల చివరి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డే నని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు.మనకోసం-మన పిల్లల భవిష్యత్తు కోసం మనం ఎంతో -మన వాటా అంతా అనే నినాదంతో శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో బిసి సంఘం నాయకులు పచ్చిపాల సుబ్బయ్య అద్యక్షతన నిర్వహించిన బిసి చైతన్య సభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ బిసిలు అంటే బలహీనులు కాదని బలమైన వారమని నిరూపించే సమయం ఆసన్నమైందని అన్నారు. రాబందుల నుండి రాజ్యాధికారం దక్కించుకోవాలంటే బహుజన కులాలు అన్ని ఏకమై ఉద్యమించాలని పిలుపునిచ్చారు.మన జనాభా ఎంతో మన వాటా కూడా అంతే ఉండాలని కులాల వారిగా విడిపోకుండా కలిసికట్టుగా పోరాటం చేద్దామని అన్నారు. బీసీ కుల బంధువులందరూ ఒకే వేదికపై ఉండే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు నిర్వాహకులను ప్రశంసించారు. గతంలో బిజినపల్లి మండల కేంద్రంలో బిసి సభకు బీజం పోశారని, నేడు రెండో సభను విజయవంతంగా నాగర్ కర్నూల్ లో నిర్వహించినందుకు ఆనందం వ్యక్తం చేశారు.బీసీ, ఎస్టీ, ఎస్సీ మైనారిటీ కులాలు ఒక తాటిపై కొచ్చి రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా తమ నాయకులను గెలిపించుకొని తమ సత్తాను చాటాలని పిలుపునిచ్చారు. బానిస బతుకులు మారాలంటే బిసి లకు రాజ్యాధికారం రావాలని అది వచ్చినప్పుడు బిసిలకు న్యాయం జరుగుతుందని అన్నారు. కులాల వారీగా విడిపోకుండా కలిసికట్టుగా పోరాటం చేద్దామని ఈరోజు జరిగిన సమావేశాన్ని తమ తమ గ్రామాల్లోకి వెళ్లి రచ్చబండలు, బస్టాండ్ కూడలి, చాయ్ హొటల్ దగ్గర బీసీల అందరం ఏకేమయ్యాము ఇక మాదే రాజాధికారం అని చర్చ జరపాలని పిలుపునిచ్చారు. స్థానిక ఎన్నికల్లో బిసి నాయకులను పెద్ద సంఖ్యలో గెలిపించుకుని సత్తాను చాటాలని విజ్ఞప్తి చేశారు.సభ ప్రారంభం లో సభాధ్యక్షులు పచ్చిపాల సుబ్బయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి లో చేసిన డిక్లరేషన్ ప్రకారం బిసి రిజర్వేషన్ లు 42 శాతం చట్టసభలలో ఆమోదించాలని అన్నారు. లేని పక్షంలో మరో తెలంగాణ ఉద్యమతరహాలో బిసిలందరం ఉద్యమిస్తామని అన్నారు. సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం 52 శాతం ఉన్న బీసీలకు అన్నింటిలో జనాభా ప్రకారం రిజర్వేషన్ల ఫలాలు అందించాల్సిన అవసరం ఉందని అన్నారు.ఎస్సీ ఎస్టీలకు బీసీలు తోడైతే దేశం ముఖచిత్రం మారుతుందన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాటలను గుర్తు చేశారు. బీసీ రిజర్వేషన్ల గురించి తీన్మార్ మల్లన్న ఒక్కరే ప్రశ్నించాలా మనందరం ప్రశ్నించకూడదా అని సభకు హాజరైన వారందరినీ ఉత్తేజపరిచారు.

బీసీ డిక్లరేషన్ విడుదల చేసిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పెబ్బేటి మల్లికార్జున్ :బీసీ చైతన్య సభ నిర్వాహక సభ్యులు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పెబ్బేటి మల్లికార్జున్ సభలో బీసీ డిక్లరేషన్ ను విడుదల చేశారు. ఆ డిక్లరేషన్ ను సభకు హాజరైన తీన్మార్ మల్లన్న తో సహా బీసీ నాయకులు అందరూ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా పెబ్బేటి మల్లికార్జున్ మాట్లాడుతూ గత ఎన్నో సంవత్సరాలుగా వెనుకబడిన కులాలకు ఆర్థిక, అధికారం, విద్య, హెూదా లలో దోపిడి జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏసీలలో చైతన్యం రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పొందే వరకు విశ్రమించేది లేదని ఉద్ఘాటించారు. బీసీలందరూ అన్ని సిద్ధాంతాలు వదిలేసి మహాత్మా జ్యోతిరావు పూలే సిద్ధాంతంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. బీసీ రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో 9వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. బీసీల జనాభా ప్రకారం చట్టసభలలో అవకాశం కల్పించాలని అన్నారు. ఏ డబ్ల్యు ఎస్ రిజర్వేషన్లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. న్యాయమూర్తుల నియామకంలో బీసీలకు రిజర్వేషన్ ప్రకారం స్థానం కల్పించాలని అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతిని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. పాలమూరు జిల్లాకు పండుగ సాయన్న పేరు పెట్టాలని గుర్తు చేశారు.అంతకుముందు అన్ని కుల సంఘాల నాయకులు తీన్మార్ మల్లన్నకు మద్దతు తెలిపారు. అనంతరం డిగ్రీ కళాశాలల విద్యార్థులకు రాజ్యాంగం పుస్తకాలను అందజేశారు. కార్యక్రమానికి ముందు అంబేద్కర్ చౌరస్తా నుండి సభ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పచ్చిపాలసుబ్బయ్య, డాక్టర్ పెబ్బేటి మల్లికార్జున్, వెంకటయ్య, శివ యాదవ్, భాస్కర్,ప్రొఫెసర్ మురళి మనోహర్, సింహాద్రి, అంజయ్య కుమార్ యాదవ్, విజయ్ కుమార్, రమాదేవి, హరి శంకర్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్, మంగి విజయ్, ఇంజమూరి దశరథం యాదవ్,కుంభం మల్లేష్ గౌడ్, శంకర్ గౌడ్, కాళ్ల నిరంజన్, కొత్తపల్లి కుమార్, అడ్వకేట్ రామచందర్, క్యూ న్యూస్ టీం, పరశురాం శివ, మణి కిషోర్, బీసీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పై పాదయాత్ర...

### ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం... రాజ్యాంగాన్ని రక్షిద్దాం...

### జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కోరుట్ల నియోజకవర్గ కో ఆర్డినేటర్ ప్రొపెసరి కత్తి వెంకస్వామి

### కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు

కోరుట్ల ఏప్రిల్ 18 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం సంగెం నాగులపేట గ్రామాలలో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు జై బాపు జై భీమ్ జై సంవిధన్ కార్యక్రమం లో భాగంగా పాదయాత్ర నిర్వహించారు ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇంచార్జ్ జువ్వడి నర్సింగరావు అసెంబ్లీ ప్రోగ్రాం కోర్డినేటర్ కత్తి వెంకట స్వామి లు పాల్గొని జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం పై భారతీయులమైన మేము మా రాజ్యాంగాన్ని అత్యంత



పవిత్రమైనదిగా ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగంగా భావిస్తామని మాకు సర్వభౌమత్వ సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగా నిర్మించుకోవడానికి సాంఘిక ఆర్థిక రాజకీయ న్యాయాన్ని ఆలోచన భావ ప్రకటనను అంతస్థుల్లోనూ అవకాశాల్లోనూ సమానత్వాన్ని కల్పించడానికి కుల మత ప్రాంత వర్ణ లింగ ధనిక పేద లాంటి ఏ రకమైన భేదాలు లేకుండా అందరికీ సమాన హక్కులు బాధ్యతలు రాజ్యాంగం కల్పించిందని ఇటీవల పరిమాణాలు రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ సమాజంలో అశాంతిని నెలకొల్పుతున్నాయి విభేదాలు సృష్టిస్తూ రాజకీయ మనుగడ కోసం విద్వేషాలు రెచ్చగొడుతున్నాయి ఇలాంటి తరుణంలో శాంతి అహింసను మూల సూత్రాలుగా మనకు బోధించే మహాత్ముడి స్ఫూర్తిగా మనుషులంతా ఒక్కటే అంటూ రాజ్యాంగంలో అందరికీ సమాన హక్కులు కల్పించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తూ మన గొప్ప రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి చిత్తశుద్ధితో అంకితభావంతో అహర్నిశలు కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేయించారు అనంతరం వారు మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు రాజ్యాంగ పరిరక్షణ కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలిపారు రాజ్యాంగాన్ని రచించింది కాంగ్రెస్ పార్టీ అని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని రాజ్యాంగాన్ని పరిరక్షించేది కూడా కాంగ్రెస్ పార్టీ అని అన్నారు అలాంటి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన ఇంటింటికి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించాలని స్థానిక సంస్థల్లోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని కాబట్టి ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రతి వార్డులో ర్యాలీ నిర్వహించాలని తెలిపారు రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి భాద్యత అన్నారు జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలను అహింస మార్గాన్ని గ్రామ గ్రామన ప్రతి ఒకరు ఆచరించాల్సిన అవసరం ఉందన్నారు పార్లమెంట్ సాక్షి గా అంబేద్కర్ ని అవమానించిన కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఖండిస్తున్నామన్నారు అంబేద్కర్ ని అవమానించిన కేంద్ర మంత్రి అమిత్ షా ని మంత్రి వర్గం నుండి తొలగించాలని కోరుతున్నామన్నారు కేంద్ర ప్రభుత్వం అంబేద్కర్ రాసిన రాజ్యాంగన్నీ మార్చి వేయాలని చూస్తుందన్నారు రాజ్యాంగాన్ని రక్షించు కోవాల్సిన భాద్యత ప్రతి ఒక పౌరుడిపైన ఉందన్నారు బడుగు బలహీన వర్గాలకు సామజిక న్యాయం కాంగ్రెస్ పార్టీ తోని సాధ్యమన్నారు కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ ఆధ్వర్యంలో జెండా పండగ నిర్వహించారు ఈకార్యక్రమంలో కోరుట్ల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి బీసీ సెల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు నాయిని సురేష్ సేవాదళ్ రాష్ట్ర కోశాధికారి శ్రీగద్దె నరహరి కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుగంటి శంకర్ గౌడ్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మంతెన నర్సయ్య బీసీ సెల్ మండల అధ్యక్షులు ముక్కెర లింబాద్రి కిసాన్ సెల్ మండల అధ్యక్షులు బొల్లి నర్సయ్య పోతుగంటి వెంకగౌడ్ పరుస తుకారాం సింగిరెడ్డి నవీన్ రెడ్డి ముంజ రాజా గౌడ్ జక్కుల రాజం రామచంద్ర రావు ఎండి జనీల్ సింగిరెడ్డి శేఖర్ రెడ్డి తీగల మహేష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## శ్రీలక్ష్మి నృసింహుని దర్శించుకున్న స్టేట్ ఫైనాన్స్ కంట్రోలర్ వెంకన్న



ధర్మపురి ఏప్రిల్ 18(వుదయం విలేకరి):ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానమునకు స్టేట్ ఫైనాన్స్ కంట్రోలర్ వెంకన్న స్వామి వారిని దర్శించుకోవడానికి రాగా వీరికి దేవస్థానం పక్షాన సాదరంగా స్వాగతం పలికిన పిదప దేవస్థానం సీనియర్ అసిస్టెంట్ అల్వాల శ్రీనివాస్ శేష వస్త్రం ప్రసాదం ఇచ్చి సన్మానించగా అర్చకులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అర్చ కులు చిలకముక్కు.రమణ య్య,చక్రపాణి కిరణ్ కుమార్, ఎంఈఓ సీతా మహాలక్ష్మి,ప్రభుత్వ పాఠశాల హెడ్మాస్టర్ మహేందర్ పాల్గొన్నారు.

## ఎన్ఎంసి లో నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన కూన శ్రీశైలంగౌడ్...



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 18,(వుదయం ప్రతినిధి),కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన కార్యాలయాన్ని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, ఏనుగుల మాధవరెడ్డి, ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ ఇంద్రాజిత్ రెడ్డి, పద్మారెడ్డి, మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్, నాగిరెడ్డి, యువకిరణ్ రెడ్డి, శ్రీకాంత్, మధుసూదన్ రెడ్డి, శ్రీహర్ష, సుధాకర్, మోహన్, శంకర్ యాదవ్, మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులు చేసిన పట్టించుకోని విద్యుత్ అధికారులు...

**: జర్నలిస్ట్ కాలనీ వర్కింగ్ అధ్యక్షులు లాలయ్యా.**

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 18,(వుదయం ప్రతినిధి),నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జర్నలిస్ట్ కాలనీలో గత నెల రోజులుగా వీధి లైట్లు వెలగడం లేదు స్థానిక ప్రజలు రాత్రి సమయంలో అనేక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ కార్పొరేషన్ విద్యుత్ విభాగాల అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకున్న పాపాన పోవడం లేదని ఆ కాలనీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ముక్కర్ల లాలయ్య అసహనం వ్యక్తం చేశారు. గత కొన్ని రోజులుగా రాత్రి సమయంలో విష పురుగులు రోడ్లపైకి రావటంతో వాటి వలన వచ్చి పోయే పాదాచారులకు ఇబ్బందులకు గురవుతున్నారని, వీధి కుక్కల వలన రాత్రి సమయంలో బయట కాలు పెట్టాలంటే కాలనీవాసులు భయాందోళనకు గురవుతున్నారని సంబంధిత ఉన్నతాధికారులు సమస్యను వెంటనే గుర్తించి జర్నలిస్ట్ కాలనీలో వీధిలైట్లు వెలిగే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## బిఆర్ఎస్ రజతోత్సవాలకు భారీగా తరలివెళ్దాం...

**: ఎన్ఎంసి బిఆర్ఎస్ నాయకులు**




కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 18,(వుదయం ప్రతినిధి),నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ కార్యాలయలో వారి ఆధ్వర్యంలో రజతోత్సవ వేడుకలు, భారీ సభ విజయవంతం చేయుటానికి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ
వరంగల్ లో 27-04-2025 బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ ఆధ్వర్యంలో నిర్వహించే బహిరంగ సభకు కలిసి కట్టుగా బయల్దేరి మన ఐక్యతను చాటుదాం అని తెలంగాణ రాష్ట్ర సాధనకై పుట్టి, రాష్ట్రాన్ని సాధించిన పది సంవత్సరాల లోపే తెలంగాణ ను బంగారు మయంగా మార్చిన ఘనత బిఆర్ఎస్ కే దక్కిందన్నారు. ఇంతటి ఘన కీర్తి దక్కించున్న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేళ కలిసి కట్టుగా వెళ్లి మన ఐక్యతను చాటుదామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి మాజీ కార్పొరేటర్లు ఆగం రాజు ముదిరాజ్, కాసాని సుధాకర్ ముదిరాజ్, రవి కిరణ్, బాలాజీ నాయక్, రాఘవేంద్ర రావు, పెద్ది రెడ్డి సుజాత, మాజీ కో ఆప్షన్ సభ్యులు చంద్రగిరి జ్యోతి సతీష్, ఎన్ఎంసి యువజన విభాగ అధ్యక్షులు ప్రవీణ్, సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, యువజన విభాగ నాయకులు, మహిళా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

నల్లగొండ, ఏప్రిల్ 18(ఎ.ఎం.ఎస్): రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. శుక్రవారం డిండి, గుంటిపల్లి స్టేజి సమీపంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్లు, నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం లో అభివృద్ధి పనులు నవ్వుల పాలేనా.?





జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 18(వుదయం ప్రతినిధి)
గుడ్డి ఎద్దు చేన్లో పడితే చేనంతా ధ్వంసం అవుతుందని నాణ్యత పరిశీలించే అధికార బృందాల కళ్ళు మూసుకుపోతే అభివృద్ధి నవ్వుల పాలవుతుందని జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహాదేవపూర్ మండలం కాళేశ్వరం లో జరిగే అభివృద్ధి పనుల నాణ్యత పరిమాణాలు పాటించకుండానే నిర్మాణ పనులు కొన్నసాగుతున్నాయి అని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ ఆరోపించారు శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దక్షిణాదిగా పిలువబడుతున్న కాళేశ్వరం పనులు ప్రభుత్వ నియమాలకు విరుద్ధంగా కాంట్రాక్టర్లు శిరవేగంగా తమ జేబులు నింపుకోవడానికి మాత్రమే ఆత్రుత పడుతున్నారు తప్ప పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో భక్తుల మన్నలు పొందాలని మాత్రం ఆశించడం లేదని పలు పనులలో కాంట్రాక్టర్లు విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నారు అని ఆరోపించారు నాన్ లోకల్ కాంట్రాక్టర్లు టెండర్లు లేకుండా కూడా ఎండోమెంట్ పనుల్లో విచ్చలవిడిగా నిబంధనలకు విరుద్ధంగా పనులు చేస్తూ నాణ్యత పాటించకుండా మేం చేసిన పనే నబబు అన్నట్టుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు పుణ్యక్షేత్రం కాళేశ్వరం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం 25 కోట్లు కేటాయించగా ఇక్కడ ఉన్న కొంతమంది స్వార్ధానికి పనిచేస్తున్నారని దుద్దిల్ల శ్రీధర్ బాబు ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఈ ప్రాంత దేవాలయ కోసం కృషి చేస్తుంటే మచ్చలేని నాయకునికి మచ్చ తెచ్చే విధంగా అభివృద్ధికి విరుద్ధంగా కాంట్రాక్టర్లు విచ్చలవిడిగా వేగంగా పనులు చేసి సొమ్ము చేసుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు సంబంధిత శాఖ ఉన్నత స్థాయి అధికారులు వీటిపై దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.?

## పార్లమెంటరీ కమిటీ సిఫారసులు వెంటనే అమలు పరచాలి

**- బి కే యం యు జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు**



హనుమకొండ, ఏప్రిల్ 18(వుదయం జిల్లా ప్రతినిధి) : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపా ధి హామీ పథకం కింద పనిచేసే ఉపాధి కూలీలకు పని దినాల సంఖ్యను 150 రోజులకు పెంచాలని, వేతనాలను రోజు కూలి కనీసం 400 రూపాయలకు పెంచాలని గ్రామీణ అభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ పై ఏర్పాటు చేసిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చేసిన సిఫార్సులను తక్షణమే ఆమోదించి అమలు జరపాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వాతావరణ విపత్తు కరువు ఉపశమన నిబంధన కింద మరియు అడవి ప్రాంతాల్లో షెడ్యూల్ తెగల కుటుంబాలకు ఉపాధిహామీ పథకం కింద 200
రోజులు పనులు కలిగించాలని చేసిన సిఫార్సుల అమలుకుచర్యలు చేపట్టాలన్నారు. ప్రస్తుతం కూలీలకు ఇస్తున్న కూలీ రోజు వారి ఖర్చులకు ఏమాత్రం సరిపోవడం లేదని చెప్తూనే కూలీని రూ.400 అందించాలని సిఫారస్ చేయడం అన్యాయమని కనీసం 700 రూపాయలు ఇవ్వాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తుంటే పార్లమెంటరీ కమిటీ స్పందించకపోవడం విచారకరమన్నారు. ఆధార్ వివరాలలో చిన్న అక్షర లోపాల సాకుతో కోట్లాది కూలీల జాబు కార్డుల తొలగించడం సరైనది కాదని అర్హత కలిగిన కూలీలందరికీ జాబ్ కార్డులు ఇచ్చి పనికలిపించాలని కమిటీ సిఫార్సు చేయడం అభినందనీయం అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పేదల వ్యతిరేక విధానాన్ని విడనాడి ఉపాధి హామీ పథకానికి తగిన విధంగా నిధులు పెంచి పనులు కలిగించాలని వేతనాలు జాప్యం లేకుండా వారానికి ఒకసారి చెల్లించాలని, పట్టణ ప్రాంతాలకు ఉపాధిహామీపథకాన్ని వర్తింపజేయాలని వెంకట్రాములుడిమాండ్ చేశారు.లేనిచోదేశవ్యాప్తంగా
వ్యవసాయ కార్మిక పోరాటాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.

## తాండూరు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా

**-బిఆరెస్ నాయకులు ఎలుక రాం చందర్**



బెల్లంపల్లి, ఎప్రిల్18 (వుదయం ప్రతినిధి) ఎండ తీవ్రతలు ఎక్కువ ఉన్నందున బిఆరెస్ నాయకులు ఎలుక రాం చందర్ ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణి చేశారు. రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని పేర్కొన్నారు. తాండూరు గ్రామ పంచాయతీ ప్రజలకు ఏ సమస్య ఉన్న నా వంతు కృషి చేయుటకు ఎల్లవేళలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దత్త దొర, పేరిక రాజన్న, బండి సంతోష్, చింట్టు, బాబు ఖాన్, బండి సత్యనారాయణ, ఊపుట్ల సంతోష్, కొల్లూరి తిరుపతి, దినేష్,తదితరులు పాల్గొన్నారు.